క్లుప్తంగా

పోస్టాఫీస్ సేవలను వినియోగించుకోవాలి



ఏటూరునాగారం: పోస్టాఫీసు సేవలను వినియోగించుకోవాలని ఏటూరునాగారం సబ్ పోస్ట్‌మాస్టర్ సారయ్య మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని రామన్నగూడెం రోడ్డుకు ఉన్న పోస్టాఫీసు కార్యాలయాన్ని పాత ఎస్‌బీహెచ్ ఎదురుగా మార్చినట్లు తెలిపారు. పోస్టాఫీసు వద్ద పింఛన్‌లు, సుకన్య తదితరు సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యాలయం మార్చబడిన విషయాన్ని ప్రజలు, ఖాతాదారులు గుర్తించాలని కోరారు.

టార్పాలిన్ల అందజేత



ములుగు రూరల్: కురుస్తున్న వర్షాలకు గుడిసె వాసులు ఇబ్బందులను తెలుసుకొని ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్లను అందించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని జంగాలపల్లికి చెందిన రొంటాల భిక్షపతి, కొత్తూరు సాంబయ్యలకు సొసైటీ సభ్యులు కొట్టే రాజిరెడ్డి, చుంచు రమేష్ టార్పాలిన్ అందజేశారు. నిరుపేదలకు సేవ చేసేందుకు రెడ్ క్రాస్ ముందుంటుందని అన్నారు.

ఆర్థిక సాయం



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు 15వ వార్డుకు చెందిన ఇనుగంటి లాలయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు రూ.10వేలు పంపించగా ఆ నగదును పార్టీ నాయకులు షఫీ, కన్నెబోయిన రాజు బాధిత కుటుంబానికి అందజేశారు. కొండ సమ్మయ్య, అల్లంల రమేష్, ఉట్నూరి భిక్షపతి, గోవర్దన్, తాళ్ల లక్ష్మణ్, నాగవత్ కిరణ్, కొండాయి మహేష్ పాల్గొన్నారు. అలాగే బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న రూ. 4వేలు, 50కిలో బియ్యాన్ని అందజేశారు. ఖలీల్, ఎంపీటీసీ గుండ్ల శ్రీలత దేవేందర్, రియాజ్, సులేమాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని పేరూరు గ్రామంలో పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పేరూరు గ్రామానికి వచ్చి వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. అనుమానితులను విచారించి వదిలేశారు. సీఆర్పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా గ్రామసభ



వాజేడు: మండలంలో రెండు మద్యం షాపల నిర్వహణకు గాను నిబంధనలను విరుద్ధంగా పెసా గ్రామసభ నిర్వహించినట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుడు నాగారాజు ఆరోపించారు. గ్రామ సభలను రద్దు చేయాలని కోరుతూ.. మంగళవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

తక్కళ్లపాడు చెరువు కట్ట పరిశీలన

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్ సమీపంలోని తక్కళ్లపాడు చెరువు కట్టను ఆర్ఐ సునీల్ రైతులతో కలిసి మంగళవారం పరిశీలించారు. చెరువు కట్టను ఎంపీటీసీ కుక్కల శ్రీనివాస్ ధ్వంసం చేసి చేపల కుంటకు నీళ్లు మళ్లించుకుంటున్నారని రైతులు ఆదోళన చేసి తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్ఐ సునీల్ చెరువును పరిశీలించారు. చెరువులో నుంచి అక్రమ నీటి మళ్లింపు నిలిపివేయాలని సంబంధిత ఎంపీటీసీ శ్రీనివాస్‌కు సూచించారు. కట్టకు వేసిన పైపులను వెంటనే తొలగించకుంటే ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆర్ఐ హెచ్చరించారు.

మళ్లీ కొట్టుకుపోయింది!

- ప్రతీ సంవత్సరం కోతకు గురవుతున్న రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ఊరట్టం ప్రజలు

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని ఊరట్టం రోడ్డు ప్రతీ ఏటా వర్షాకాలంలో వరదలకు కోతకు గురవుతుంది. తూముల వాగుపై ఐటీడీఏ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాల క్రితం బ్రిడ్జి నిర్మించారు. ఊరట్టం ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడిందని సంతోషించిన బ్రిడ్జి కింద ఉన్న రోడ్డు డ్యాం ఏటా తూముల వాగు వరదకు దెబ్బతింటుంది. దీంతో రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. ప్రతీ ఏటా వరదలకు రోడ్డు కోతకు గురికావడం అధికారులు మరమ్మతులు చేపట్టడం పరిపాటిగా మారింది. మరమ్మతుల పేర లక్షల రూపాయలు అధికారులు ఖర్చు చేస్తున్న వర్షాల వరదలకు రోడ్డు నిల్వడం లేదు. ఇంజనీరింగ్ అధికారులు, అధికారులకు ఇక్కడ శాశ్వత పరిష్కార చర్యలు తీసుకునే దిశగా ఆలోచించడం లేదని స్థానికులు వాపోతున్నారు. వర్షాలకు తూముల వాగు వరదకు భారీగా రోడ్డు కోతకు గురికావడంతో పాటు రోడ్డు డ్యాం పై భారీగా గొయ్యి ఏర్పడింది. ఈ మార్గాన ద్విచక్ర వాహనాలు తప్పా ఇతర వాహనాలు వెళ్లే వీలులేదు. ప్రతి ఏటా మరమ్మతుల పేర లక్షలాది రూపాలయ నిధులు వృథా చేయడం కంటే హైలెవల్ బ్రిడ్జి నిర్మించడం ద్వారా తిప్పలు తప్పుతాయని ప్రజలు పేర్కొంటున్నారు.



వరదతో కోతకు గురైన రోడ్డు

ఇబ్బంది పడుతున్నాం..



ఊరట్టం రోడ్డు ప్రతిఏటా తూముల వాగు వరదకు కోతకు గురవుతోంది. బ్రిడ్జి నిర్మాణం బాగానే ఉన్నా రోడ్డు డ్యాంపై తూముల వాగు వరద ప్రవహించడంతో రాకపోకలు స్తంభిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు భారీగా కోతకు గురైంది. అధికారులు ఏటా మరమ్మతులు చేపట్టడం కంటే హై లెవెల్‌గా బ్రిడ్జి నిర్మిస్తే రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

– చెర్ప నేతాజీ, ఊరట్టం



కోతకు గురై ఏర్పడిన గొయ్యి

కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి

ములుగు రూరల్: కులమతాలకు అతీతంగా పండుగలను నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని కాశిందేవిపేటలో నిర్వహిస్తున్న పీరీల ఊరేగింపునకు ఎమ్మెల్యే హాజరై దట్టిలను దర్శించుకున్నారు. ప్రజలు ఐక్యమత్యంతో ఉండి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, చాంద్‌పాషా, భిక్షపతి, కుసూరి అశోక్, మర్రి రాజుయాదవ్, పల్లె జయపాల్‌రెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



పీరీలను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సీతక్క

కోరం లేక మండల సభ వాయిదా

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం పాలకమండలి సభ్యులు గైర్హాజర్ కావడంతో కోరం లేక సభను వాయిదా వేసినట్లు ఎంపీడీఓ కుమార్ తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీటీసీ కుమ్మరి స్వప్న, సర్పంచ్ దొడ్డ కృష్ణ మాత్రమే హాజరయ్యారు. దాంతో కోరం లేదని వాయిదా వేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

అవిశ్వాసమే కారణం?

ఇటీవల ఎంపీపీ అంతటి విజయపై వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీటీసీలు కోట నర్సిహులు, జాడి లక్ష్మీనారాయణ, గుడ్ల శ్రీలత, అల్లి సుమలత, భరత్ అవిశ్వాస తీర్మాణం పెట్టి ఆర్డీఓ, జెడ్పీ సీఈఓలకు అందజేశారు. ఆ అవిశ్వాసం ఏటు తెలలేదు. దీంతో మండల సభకు పైసభ్యులు హాజరు కాలేదు. మండల సభలో సమస్యలను పరిష్కరించాల్సిన పాలకమండలి సభ్యులు హాజరు కాకపోవడం ఏమిటని, ప్రజల కష్టాలను తెలుసుకొని సభలో చర్చించాలని మండల ప్రజలు వాపోతున్నారు. అవిశ్వాసం అనేది ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేస్తారు కానీ... సమస్యలను పరిష్కరించే విషయంలో పాలకమండలి సభ్యులు భాగస్వాములు కావాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.



ఖాళీగా ఉన్న కుర్చీలు

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



వెంకటాపురం(కె): ఆందోళన చేస్తున్న సిబ్బంది



వాజేడు: సమ్మెలో జీపీ సిబ్బంది

వాజేడు: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 20వ రోజు కొనసాగుతుంది. సర్వంపేట మండలంలో చనిపోయిన పంచాయతీ కార్మికుడి ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యకరమంలో పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చెపట్టిన సమ్మె మంగళవారం 20 వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రంజిత్, తాటి శ్రీను, నాగేశ్వరావు, సమ్మయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(కె): వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి భవ్యశ్రీ



మంగపేటలో..

వెంకటాపురం(కె): సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. మండల పరిధిలోని మొర్రవానిగూడెం, చిరుతపల్లి, దానవాయిపేట గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తులకు మందులను అందజేశారు. అనంతరం ఇంటింటా సర్వే నిర్వహించి జ్వర పీడితుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం: వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు బంగారు వరప్రసాద్ అన్నారు. మండలంలోని కంతనపల్లి పరిధిలోని బంగారుపల్లిలో స్థానిక వైద్యుడు అభినవ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ బంగారు వరప్రసాద్ సిబ్బందితో కలిసి ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఓం ప్రకాశ్, ఏఎన్ఎం లక్ష్మి పాల్గొన్నారు.

గొత్తికోయగూడెంలో వైద్యశిబిరం

మంగపేట: మండలంలోని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిమ్మగూడెం పంచాయతీ పరిధిలోని గొత్తికోయ కాలనీలో మంగళవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 54 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి పంపిణీ చేశారు. 08 మంది జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, హెల్త్ అసిస్టెంట్ పొదెం రవికుమార్, ఏఎన్ఎం సీతారావమ్మ పాల్గొన్నారు.



కన్నాయిగూడెం: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు వరప్రసాద్

ఏటూరునాగారం: విద్యార్థినులు శుభ్రతను పాటించాలని ఎపిడమిక్ వైద్యాధికారి నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల(టీటీడబ్ల్యూఆర్‌డీసీ)లో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకల్యాణి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, స్టాఫ్ నర్సు శిరీష ఉన్నారు.



ఏటూరునాగారం: మహిళా డిగ్రీ కళాశాలలో..

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



వెంకటాపురం(కె): కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

వెంకటాపురం(కె): వీఆర్ఏలకు పేస్కేల్ ఇచ్చి అర్హతలను బట్టి ప్రమోషన్ ఇవ్వటంపై మండల వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ, వీఆర్ఏలు కంటెం బలరామ్, కల్యాణి, శ్రీను, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, కార్యదర్శి పిల్లారి శెట్టి మురళి, నాయకులు బాలసాని వేణు తదితరులు ఉన్నారు.

వాజేడు: వీఆర్ఎలకు పేస్కేల్ విడుదల చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వీఆర్ఏలు కేసీఆర్ చిత్రపటానికి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.



వాజేడులో..

మావోయిస్టులకు సహకరించొద్దు



మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

వాజేడు: గ్రామాల్లోని ప్రజలు మావోయిస్టులకు సహకరించొద్దని ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలో సమస్యలను అడిగి తెలసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసాంఘీక శక్తులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైన గ్రామాల్లోని వస్తే వారి సమాచారాన్ని పోలీసులకు తెలపాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి



ఆరోగ్య మహిళా క్లినిక్‌కు హాజరైన మహిళలు, వైద్యులు



సర్వేపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఏటూరునాగారం: మహిళలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి సుమలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం-3 సబ్‌సెంటర్‌లో నిర్వహించిన ఆరోగ్య మహిళా క్లినిక్‌కు మహిళలు హాజరై 8 రకాల పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. మహిళా ఆరోగ్యమే ఇంటి సౌభాగ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వైద్యురాలు మౌనిక, సీహెచ్ఓ శారద, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, హెచ్ఎస్ కమల, స్టాఫ్ నర్సు శ్రీలత పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనుష్ సర్వేను చేపట్టాలి

మండలంలో మిషన్ ఇంద్రధనుష్ ఇమ్యునైజేషన్ సర్వేను చేపట్టాలని వైద్యులు మౌనిక, సుచరిత, సుమలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏఎస్ఎంలు, ఆశ కార్యకర్తలకు 0-5 సంవత్సరాల పిల్లలకు విన్వాల్సిన వ్యాక్సిన్‌పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐఎంఐ, వీన్ పోర్టల్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. 5 సంవత్సరాలలోపు చిన్నారులకు ఇమ్యూనైజేషన్ వ్యాక్సిన్ పడకుండా ఉన్నవారిని గుర్తించేందుకు సర్వే చేపట్టాలన్నారు. ఇమ్యూనైజేషన్ సర్వే కోసం కావాల్సిన మెటీరియల్స్ ఇవ్వాలని ఏఎస్ఎంలు, ఆశ కార్యకర్తలు వైద్యులను కోరారు. సర్వేకు కావాల్సిన పత్రాలు సొంత ఖర్చులు పెట్టుకోవాలంటే తాము పెట్టుకోలేమని ఆశ కార్యకర్తలు వైద్యుల దృష్టికి తీసుకువచ్చారు.

బాలలను పనిలో పెట్టుకుంటే కేసులు

మంగపేట: బాలలను పనిలో పెట్టుకుంటే కేసులు తప్పవని ఆపరేషన్ ముష్కాన్ ఏటూరునాగారం సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ ఎస్సై శ్రావన్‌కుమార్ అన్నారు. మండలంలోని కమలాపురం పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇన్‌చార్జ్ ఎంఈఓ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బడి బయటి పిల్లల విషయంపై చర్చించారు. గ్రామంలోని బడి బయటి పిల్లలు, బాల కార్మికులను పాతశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. అనంతరం గ్రామంలోని ఒరిస్సాకాలనీ, సీపీనగర్, పాతూరు వీధుల్లో పర్యటించి బడిబయటి పిల్లల తల్లిదండ్రులను కలిసి విద్యాహక్కుట్టం, బాలకార్మికుల నిషేధ చట్టం, క్రమబద్ధీకరణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్‌వర్కర్ రాజు, మహిళా కానిస్టేబుల్ రోజ, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది సుదర్శన్, చంటి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

అధికారులపై సభ్యుల ఆగ్రహం

వెంకటాపురం(కె): మండల సర్వసభ్య సమావేశానికి రాని అధికారులపై చర్య తీసుకోవాలని పాలకమండలి సభ్యులు కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాయలంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సభకు రాని అధికారులపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి రాకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామల్లో పర్యటించడం లేదని, రైతులకు కావాల్సిన సమాచారం ఇవ్వటం లేదని బర్లగూడెం సర్పంచ్ కోర్సా నర్సింహమూర్తి అధికారులను నిలదీశారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయిస్తున్న షాపులపై ఎందుకు తనిఖీ చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ అయాలు, టీచర్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ, ఎంపీడీఓ అద్దూరి బాబు, తహసీల్దార్ అంటి నాగరాజు తదితరులు ఉన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

అదనపు నీటితో ప్రమాదకరంగా చెరువు

మల్హర్: తాడిచర్ల ఓపెన్‌కాస్ట్ మైన్ అదనుపు నీటిని తాడిచర్ల ఊరచెరువులోకి మళ్లించడతో చెరువు ప్రమాదకరంగా మారిందని, దీనికి ఏఎమ్మార్ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని తాడిచెర్ల ఊర చెరువును ఇరిగిగేషన్ డీఈ మధుసూదన్ రావుతో కలిసి ఎంపీపీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులోకి భారీగా వరద నీరు చేరిందన్నారు. గతంలో ఉన్న బీటీ రోడ్డు, వరద నీరు వెళ్లే కల్వర్టులను తొలగించడంతో దాదాపు 500 ఎకరాలకు సరిపడా ఓసీపీ నీళ్లను అధికారులు ఈ చెరువుకు మళ్లించడంతో చెరువు గండిపడే ప్రమాదానికి దారి తీసిందని ఆరోపించారు. దీంతో ఆయకట్టు రైతులు, గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. భవిష్యత్‌లో చెరువుకు ఎలాంటి ప్రమాదం జరిగిన బాధ్యతను కంపెనీనే భరించాలన్నారు. ఓసీపీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఆయకట్టు రైతులకు ఈ సందర్భంగా డీఈ హామీనిచ్చారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ములుగు : 9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. గణేష్ బాబు (S.R) : 9490002099, 7997958188
పి.చంద్రశేఖర్ (A.C.O) : 8074606274